# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

- కేసీఆర్ హయాంలోనే ఆదర్శవంతమైన పాలన
- నన్ను ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పట్టణంలో ఇంటింటా ప్రచారం



వేములవాడ పట్టణంలోని 22వ వార్డులో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావును సత్కరిస్తున్న కౌన్సిలర్ అజయ్, కాలనీవాసులు

వేములవాడ, నవంబర్ 7: దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నరు.. ఈ సారి కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు.. అని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 22వ వార్డులో ఇంటింటా ప్రచారం చేవారు. తర్వాత నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు వేములవాడలో కనీసం తాగునీటి కోసం మహిళలు నానా కష్టాలుపడ్డారని గుర్తు చేశారు. ఈ రోజు ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని స్పష్టంచేశారు. 24 గంటల కరెంటును కూడా అందించి రైతులు, అన్నివర్గాల అభ్యున్నతికి పాల్పడింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. మళ్లీ కాంగ్రెస్ వస్తే పాత రోజుల్లోగా కరెంట్ కష్టాలుంటాయని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడమే కాకుండా, తనను కూడా ఆశీర్వదిస్తే సేవ చేస్తానని తెలిపారు. పదవీ మీద ఆశతో కాకుండా, ఈ ప్రాంతా న్ని అభివృద్ధి చేయాలనే ఆశయంతో మీ ముందుకు వస్తున్నందున ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మల్లేశం, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రామ్‌చందర్, గోలి మహేశ్, కోఆప్షన్ సభ్యుడు బాబున్, నాయకులు రామతీర్థపు రాజు, రాపల్లి శ్రీధర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, జడల శ్రీనివాస్, అహ్మద్‌పాషా, మహేందర్, అక్రమపాషా, చింతకాణం శంకర్, హింగె కుమార్, మాడిశెట్టి కృపాల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




వేములవాడ పట్టణంలోని 22వ వార్డులో ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రజలు

# చల్మెడను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై వివరణ
- కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి
- రుద్రంగిలో జడ్పీటీసీ గట్ల మీనయ్య విస్తృత ప్రచారం

రుద్రంగి, నవంబర్ 7: అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి, వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బంగారు తెలంగాణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ హయంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటెరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు జమీల బేగం, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సరెడ్డి, చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, అంబటి గంగాధర్, బండారి నర్సయ్య, కొడగంటి శ్యామ్, మరిగడ్డ సతీశ్, దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, అంబటి రాములు, దాసరి గంగారాజం, గెంటె ప్రశాంత్, పెద్దులు, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, ఆకుల గంగాధర్, మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, నవంబర్ 7: వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రవరం, చంద్రగిరి, ఆరెపల్లి, నూకలమర్రి, బాలరాజుపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చల్మెడకు మద్దతుగా ప్రచారం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని, ఈ సారి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఊరడి రాంరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కృష్ణదేవరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రుద్రంగి: చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ రూరల్: రుద్రవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో మహిళలను ఓటడుగుతున్న చల్మెడ సతీమణి సునీల, కౌన్సిలర్లు కందుల శ్రీలత, జడల లక్ష్మి

## బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ సతీమణి సునీల
- వేములవాడలో ఇంటింటా ప్రచారం

వేములవాడ, నవంబర్ 7: మహిళల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సతీమణి సునీల కోరారు. గడపగడపకూ గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 23వ వార్డులో చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవితో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారి వెంట చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు జడల లక్ష్మి, కందుల శ్రీలత, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామచందర్, నేతలు గూడూరి మధు, అక్రమ్, బాబా, వెంకట్‌రెడ్డి, మాడిశెట్టి కృపాల్ ఉన్నారు.

## వలస చిన్నారులకు చేయూత

- ఎనిమిది మందిని బడిలో చేర్పించిన స్థానిక నేతలు



చిన్నారులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులను అందిస్తున్న ఉపాధ్యాయులు

చందుర్తి, నవంబర్ 7: వారంతా వలస కూలీలు. రెక్కాడితే గానీ డొక్కాడని దైన్యస్థితి. కోళ్ల ఫామ్‌లు, డెయిరీ ఫామ్‌లలో పనిచేసే ఉత్తరప్రదేశ్‌కు చెందిన కూలీలు. ఆ కుటుంబాలకు చదువు అంతంతే. కొన్నేళ్లుగా లింగంపేట గ్రామంలో వారు జీవనోపాధి పొందుతున్నారు. కాగా వారి పిల్లలు చదువుకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో వారి పరిస్థితిని గమనించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, ఆకుల ఎల్లయ్య, దేశవేణి గణేశ్ వారిని పాఠశాలలో చేర్పించాలని నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఉపాధ్యాయ సంఘం నేత వికుర్తి లక్ష్మీనారాయణ నోటుబుక్స్, స్టేషనరీని అందించగా, పాఠశాలల కాంప్లెక్స్ హెచ్‌ఎం బోగారపు శంకర్ యూనిఫాంలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్నాథచార్య, ఉపాధ్యాయురాలు నాగమణి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి తదితరులు చిన్నారులను పాఠశాలలో చేర్పించిన అశోక్, ఎల్లయ్య, గణేశ్‌ను అభినందించారు.

## ఆకాశంలో మబ్బు లు...రైతన్నల గుబులు



మండల వ్యాప్తంగా మంగళ వారం ఆకాశంలో మబ్బు లు ఏర్పడడంతో రైతన్న గుండెల్లో గుబులు మొపైంది. రైతులు ఇప్పటికే వరి కోతలు కొంతమేర కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా పోశారు. ఈక్రమంలో ఉదయం నుంచే మబ్బు లు కమ్మేయడంతో ముందు జాగ్రత్తగా ధాన్యం రాశులపై టార్ఫాలిన్లను కప్పి ఉంచారు.

- కోనరావుపేట, నవంబరు 7